డైవర్ట్ పాలిటిక్స్ వద్దు

- రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలును సమీక్షించాలి
- సంధ్య థియేటర్ దుర్ఘటనలో పరిహారం పెంచాలి
- అల్లు అర్జున్ వ్యవహారంలో పోలీసుల పాత్రపైనా విచారణ జరపాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా పండుగలు చేసుకున్నారనీ, అదే సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలయ్యాయో సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఐదేండ్ల వాగ్దానాలన్నీ ఒకే ఏడాదిలో పూర్తిచేయాలని తాము అనట్లేదనీ, కనీసం ఐదోవంతు అయినా అమలు చేశారా? లేదా అనేది చూడాలన్నారు. రైతు భరోసా, నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు ఇవ్వడం, మహిళలకు రూ.2,500 ఇస్తామనే వాగ్దానాలు ఏవీ ప్రారంభం కాలేదన్నారు. రైతు రుణమాఫీ కూడా రూ.20వేల కోట్లు మాత్రమే పూర్తిచేశారనీ, మరో రూ.11వేల కోట్లు బ్యాంకర్లకు చెల్లించాల్సి ఉందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినా, బస్సుల సంఖ్య తక్కువగా ఉందన్నారు. భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాలపై దృష్టి కేంద్రీకరించి పరిపాలన చేయాల్సి ఉంటుందని సూచించారు. మంగళవారం ఎంబి భవన్‌లో విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. ఎన్నికల హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడం కోసం హైడ్రా, మూసీ ప్రాజెక్ట్ వంటి అంశాలను తెరపైకి తెస్తున్నారనీ, వీటిపై సమగ్రంగా చర్చించాలని ఆయన చెప్పారు. డైవర్ట్ పాలిటిక్స్ మంచిది కాదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఏడవ గ్యారెంటీగా చెప్పిన ప్రజాస్వామ్య పరిరక్షణ కాగితాలకే పరిమితమైందనీ, ఇప్పటికీ సిఎం పర్యటనల్లో సిపిఎం కార్యకర్తల అరెస్టులు తప్పట్లేదని అన్నారు. సమస్యలపై అఖిలపక్షంతో లేదా బాధితులతో చర్చలు జరగట్లేదని ఆక్షేపించారు. అసెంబ్లీ సమావేశాల్లో ధరణి పోర్టల్‌ను భూమాతగా మార్చారనీ, దాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అయితే గతంలో ధరణిలో కౌలు రైతుల్ని గుర్తించబోమని అప్పటి సీఎం కెసిఆర్ అసెంబ్లీలోనే బహిరంగంగా ప్రకటించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూమాతలో అనుభవదారుడి కాలమ్ పెట్టారనీ, కానీ అనుభవదారుడికీ, కౌలురైతుకి తేడా ఉందని వివరించారు. కౌలు రైతులకు కొన్ని హక్కులు ఉన్నాయనీ, అవి వర్తించేలా భూమాతలో మార్పులు చేయాలని సూచించారు.

అల్లు అర్జున్ కేసు విషయంలో థియేటర్‌లో దురదృష్టకర సంఘటనజరిగిందనీ,దానికి విచారం వ్యక్తం చేస్తున్నామన్నారు. బాధితకుటుంబానికిసంతాపం, సానుభూతి తెలుపుతున్నామనీ, పార్టీ ప్రతినిధులు అస్పత్రికి వెళ్లి బాలుడిని పరామర్శించారని చెప్పారు. అల్లు అర్జున్ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోవడంలో అభ్యంతరం లేదనీ, తప్పని తేలితే చర్యలు తీసుకోవచ్చన్నారు. సామాన్యులు, సెలబ్రిటీలకు చట్టం వేర్వేరు కాదని స్పష్టం చేశారు. థియేటర్‌లో మహిళ చనిపోయిందని చెప్పేందుకు వెళ్లిన డీఎస్పీని కూడా అల్లు అర్జున్‌ను కలవనివ్వలేదని పోలీసులు చెప్తున్నారనీ, ఈ పద్ధతిలో అర్జున్ వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామన్నారు. అదే సమయంలో పోలీసులు కొన్ని వివరణలు ఇవ్వాలని కోరారు. పర్మిషన్ కోసం థియేటర్ యాజమాన్యం పోలీసులకు దరఖాస్తు చేసుకుంటే, తామివ్వలేదని పోలీసులు చెప్పారనీ, మరి ఇంటలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఓ సెలబ్రిటీ అనుమతి కోరిన తర్వాత, దాన్ని తిరస్కరించాక, అతని కదలికల్ని గమనించాల్సిన బాధ్యత వారికి లేదా? అని అడిగారు. ఇంటిదగ్గరి నుంచి అర్జున్ థియేటర్‌కు బయల్దేరి వచ్చే వరకు నిఘా వ్యవస్థ ఏం చేస్తుందని నిలదీశారు. "జనం పోగవుతారని తెలీదా... ఇంటినుంచి బయల్దేరినప్పుడు పోలీసులు అక్కడే ఆపేయొచ్చు కదా...ఎందుకు రానిచ్చారు? సిఎం వస్తున్నారని తెలిస్తే, ముందురోజు రాత్రే మాపార్టీ కార్యకర్తల్ని అరెస్టు చేస్తున్నారు. అలాంటి జాగ్రత్తలు ఈ ఘటనలో ఎందుకు తీసుకోలేకపోయారు? దీనికి పోలీసులు బాధ్యత వహించాలి" అని అన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తమ్మినేని

పరిహారం పెంచాలి

"సంధ్య థియేటర్‌లో జరిగిన ప్రమాదంలో మరణించిన మహిళ కుటుంబానికి అల్లు అర్జున్ రూ.25 లక్షలు, నిర్మాణ సంస్థ మరో రూ.50 లక్షలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించాయి. ఇది సహాయంగా లేదు. ముష్టిగా ఉంది. వారి రోజువారీ కలెక్షన్లు రూ. వందలు, వేల కోట్లు అని చెప్తున్నారు. కార్మిక సంఘాలుగా ఎక్కడైనా చిన్న పరిశ్రమలో ప్రమాదం జరిగితే బాధిత కుటుంబాలకు భారీ పరిహారం ఇవ్వాలని కోరతాం. అలాంటిది ఇది ఏ రకంగానూ న్యాయం కాదు. సహాయం చేయలేని స్థితిలో వారేం లేరు. మానవత్వం లేనివారూ కాదు. వారి శక్తికి తగినట్టు భారీగా సహాయాన్ని అందించాలి. రూ.5 కోట్ల పరిహారం ఇవ్వాలి".

25 నుంచి రాష్ట్ర మహాసభలు

పార్టీ రాష్ట్ర మహాసభలు మూడేండ్లకోసారి జరుగుతాయనీ, గ్రామసభల నుంచి మండల, జిల్లా స్థాయి వరకు మహాసభలు పూర్తయ్యాయని తెలిపారు. రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుంచి 28వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయన్నారు. దీనిలో కేంద్ర పార్టీ నుంచి ప్రకాష్‌కరత్, రాఘవులు, విజయరాఘవన్ హాజరవుతున్నారనీ, రాష్ట్రవ్యాప్తంగా 700 మంది ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. 25న జరిగే బహిరంగ సభకు ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై, జయప్రదం చేయాలని కోరారు.

మహాసభ నిర్వహణకు సహకరించండి
చెరుపల్లి సీతారాములు

"సిపిఎం 4వ రాష్ట్ర మహాసభల ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నాం. సిపిఎం కార్మిక వర్గ పార్టీ. శ్రామికుల పక్షాన పోరాడుతుంది. కష్టజీవుల పక్షాన కార్యకర్తలు ఇంటింటికీ దళాలుగా వెళ్లి, సిపిఎం నిబద్ధతను వివరిస్తూ, విరాళాలు సేకరిస్తున్నారు. కార్మికవర్గం నుంచి మంచి స్పందన వస్తుంది. నాల్గవ రాష్ట్ర మహాసభల్ని కార్మికవర్గం, కష్టజీవుల సహకారంతో సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నాం. ఏర్పాట్లు చాలా ఉత్సాహాన్ని ఇస్తున్నాయి. 700 మంది ప్రతినిధులతోపాటు ఇతరులు కూడా మొత్తం వెయ్యిమందికి వసతులు ఏర్పాటు చేస్తున్నాం. 25న బహిరంగసభ నిర్వహిస్తున్నాం. ముఖ్యవక్తగా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ వస్తున్నారు. రాఘవులు,తమ్మినేనిఇతర ముఖ్యనాయకులు ఉపన్యాసకులుగా ఉంటారు. మహాసభల సందర్భంగా రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపుల్ని గ్రామాలు, పట్టణాల్లో నిర్వహిస్తున్నాం. సెమినార్లు ఏర్పాటు చేస్తున్నాం. వర్తమాన రాజకీయాలు–వామపక్షాల పాత్రపై 3వ తేదీ జరిగే సెమినార్‌లో తమ్మినేని వీరభద్రం మాట్లాడతారు. తొలిసారి సంగారెడ్డిలో మహాసభలు నిర్వహిస్తున్నాం. ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి సహాయ సహకారాలు కోరుతున్నాం".

సన్న వడ్లకు రూ.939 కోట్ల బోనస్

- రాష్ట్రంలో 3.36 లక్షల మంది రైతులకు లబ్ధి
- రూ.10903 కోట్ల ధాన్యం కొనుగోలు
- ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

సన్న రకాల వరి సాగు రైతుల పంట పండింది. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే రూ.10,149 కోట్ల ధాన్యం కొనుగోళ్లు చేసింది. ఇచ్చిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం ఈసారి సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లించిందని ముఖ్యమంత్రి కార్యాయలం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. సన్న రకాల వరి సాగును ప్రోత్సహించటంతోపాటు బోనస్ చెల్లింపు రైతులకు అదనంగా లబ్ధి చేకూర్చిందని తెలిపింది. రాష్ట్రంలో దాదాపు 3.36 లక్షల మంది రైతులు ఈసారి సన్న వడ్ల బోనస్ అందుకున్నారని పేర్కొంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 18.78 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసిందని వివరించింది. వీటికి అదనంగా ఇచ్చే బోనస్ ప్రకారం రూ.939 కోట్ల బోనస్ చెల్లించాల్సి ఉండగా.. ఇప్పటికే రూ.591 కోట్లు చెల్లినట్టు తెలిపింది. రాష్ట్రంలో ఇప్పటివరకు 47.01 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసినట్టు పేర్కొంది. అందులో 28.23 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 18.78 లక్షల మెట్రిక్ టన్నులు సన్న రకమని వివరించింది. గత ఏడాది 2023 ఖరీఫ్ సీజన్‌లో 41.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా... ఈ ఏడాది అంతకంటే ఆరు లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువ ధాన్యం కొనుగోలు చేసిందని తెలిపింది. మొత్తం ఇప్పటివరకు రూ.10903 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసినట్టు పేర్కొంది. అందులో రూ.10,149 కోట్ల చెల్లింపులు చేసిందనీ, మొత్తం 8.84 లక్షల మంది రైతుల నుంచి ఈసారి ధాన్యం సేకరించిందని తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈసారి 8318 కేంద్రాల్లో కొనుగోళ్లు చేపట్టినట్టు పేర్కొంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఈసారి సివిల్ సప్లయిస్ విభాగం పక్కాగా ఏర్పాట్లు చేసిందని తెలిపింది. ఈదురు గాలులు, అకాల వర్షాలకూ రైతులు నష్టపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్టు గుర్తు చేసింది. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణలో కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, పెద్దపల్లి, సిద్ధిపేట జిల్లాలు ముందు వరుసలో ఉన్నట్టు ముఖ్యమంత్రి కార్యాలయం పేర్కొంది.

జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువు మార్చి 31 వరకు పెంపు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ గడువును మరో మూడు నెలలు పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు మంగళవారం రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల ప్రత్యేక కమిషనర్ డాక్టర్ ఎస్ హరీశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. 2016లో రూపొందించిన అక్రిడిటేషన్ల నంబంధనలను సమీక్ష చేయడానికి ప్రభుత్వం రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో ఒక కమిటీని సర్కారు నియమించిన విషయం విదితమే. ఈ కమిటీ అక్రిడిటేషన్ల మార్గదర్శకాలను తాజా పరచనుంది. ఈ నేపథ్యంలో కొంత సమయం పట్టే అవకాశం ఉండటంతో 2025 మార్చి 31 వరకు జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువును పెంచుతున్నట్టు ప్రత్యేక కమిషనర్ ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులకు సర్క్యులర్ పంపారు.

మహారాజశ్రీ తెనాలి అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.44/2023

బిట్వీన్:
Kanneti Rajani Kumari ...వాది
ఎదిరి
Putta Kavya and Others ...ప్రతివాదులు
To,
D1: Putta Kavya, W/o Venkata Madhu Kumar, Near Gachibouli, Beside Citizen Cancer Hospital, Safren Apartment, C-Block, Flat No.403 or 402, Hydarabad, T.S.
D2: Putta Venkata Madhu Kumar, S/o Prabhakar, P.R.K Hospital, Near B.H.E.L Bustand, Chanda Nagar, Hydarabad, T.S.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను సమన్లు పంపించినను మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.06-01-2025వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా:06-01-2025

బి.ప్రభాకర రావు,
అడ్వకేట్, తెనాలి,
గుంటూరు జిల్లా, ఏ.పి,
సెల్.నెం.9642337777.

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 2వ అదనపు సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) -కమ్-సెకండ్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్
డి.వి.సి.నెం.1/2023

Between:
శ్రీమతి పిల్లి మల్లిక, భర్త.రాహుల్, తండ్రి.వగల చలపతి, డోర్ నెం.11-4-42/1, బ్రిడ్జిపేట, శ్రీనివాసపురం, కొవ్వూరు, కొవ్వూరు (మం), తూ॥గో॥జిల్లా. ...పిటీషనరు
మరియు
శ్రీ పిల్లి రాహుల్, తండ్రి.బాబ్జి, ప్లాట్ నెం.409, సంపద రెసిడెన్సీ, ప్రగతినగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా ...రెస్పాండెంటు

పై నెంబరు డి.వి.సి.పిటీషన్‌లో రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించుచున్ననూ వాటిని తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున, శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, ది.31-12-2024వ తేదీ, ఉ.10.00 లకు మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని, పై కోర్టు వారి ఎదుట హాజరు అయి. మీఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : 31-12-2024
యాగంటి చలపతిరావు
కొవ్వూరు అడ్వకేట్ - కొవ్వూరు
తేది: 24-12-2024 సెల్: 9440480154

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE W. G. DISTRICT AT : TANUKU
I.A No: 431 of 2023
IN
O.S No. 15 of 2016
Between:
TO,
VEERAMALLA SRINIVASA RAO. & another ...Petitioners/Plaintiffs
And
KARRI VENKATA PRASADA REDDY & 3 others. ...Respondents/Defendants
Respondent No.4. Karri Naga Vijaya, D/o Late Venkat Prasad Reddy, Hindu, Female, aged 28 Years, student, R/o H. No: 349, Someswara Nilayam, H.M.T,Colony, Sathavahana Nagar, Kukatpally, Hyderabad, Telangana State.
Please take notice that the above I. A. NO.431 of 2023 is filed against you and the same is posted to **03.01.2025** for your appearance in the above Court at **10.30** A.M.If you fail to attend the Court on that day the matter will be heard and decided exparte.
// BY ORDER OF THE COURT//
B. J. REDDY
BA. REDDY
Advocates,
Eluru,
Mobile. No. 9703234999

వరదల నుంచి ఖమ్మంకు శాశ్వత విముక్తి కావాలి

- యుద్ధప్రాతిపదికన మున్నేరు రిటైనింగ్ వాల్ పూర్తి చేయాలి
- మంత్రులు పొంగులేటి, ఉత్తమ్ ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వరదల ముంపు నుంచి ఖమ్మం ప్రజలకు శాశ్వతంగా విముక్తి కల్పించేందుకు గాను చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మున్నేరువాగు రిటైనింగ్ వాల్ పనుల పురోగతిపై నీటిపారుదల శాఖ అధికారులతో ఇరువురు మంత్రులు సమీక్షించారు. ఈ సమావేశంలో ఆ శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇంజినీర్ ఇన్ చీఫ్ జి అనిల్‌కుమార్ తదతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మున్నేరు ముంపు నుంచి ఖమ్మం పట్టణాన్ని కాపాడేందుకు నదికి ఇరువైపులా ఆర్‌సిసి కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఖమ్మం నగరంలో ముంపునకు అవకాశం లేకుండా సరైన మార్గంలో వరద ప్రవాహాన్ని నడిపించేందుకు సరైన డిజైన్‌తో వాల్ నిర్మించాలని అధికారులకు సూచించారు. వాల్ నిర్మాణ పనులు మరింత వేగం పెరగాలని, నెలలో రెండు సార్లు స్వయంగా తానే పర్యవేక్షిస్తానని అన్నారు. ఈ వాల్ నిర్మాణానికి అవసరమయ్యే భూసేకరణను చేపట్టాలనీ, ఇందుకు సంబంధించి రెండు, మూడు రోజుల్లో ఖమ్మం జిల్లాలోని అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. వాల్ నిర్మాణానికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. 1969 నుంచి 2024 సెప్టెంబర్ వరకు వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని వాల్ నిర్మాణానికి పూనుకున్నామని చెప్పారు. ఇటు ఖమ్మం అటు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు సౌకర్యం కల్పించేలా సుమారు 23 కిలోమీటర్ల మేర వాల్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు.

సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

రేవతి కుటుంబానికి రూ.ఐదు కోట్లు చెల్లించాలి

- కిమ్స్ ఆస్పత్రిలో శ్రీతేజను పరామర్శించిన సిపిఎం బృందం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సంధ్య థియేటర్ ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబానికి పుష్ప టీమ్ రూ.ఐదు కోట్లు చెల్లించాలనీ, శ్రీతేజ తండ్రి భాస్కర్‌కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజను మంగళవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిజి నర్సింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. శ్రీనివాస్ పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జూలకంటి మీడియాతో మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ వద్ద పుష్ప-2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో శ్రీతేజ తల్లి రేవతి చనిపోవటం బాధాకరమన్నారు. రేవతి కుమారుడు కూడా ఇప్పటి వరకు కోమాలో ఉండి, ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారని డాక్టర్లు తెలిపారన్నారు. ఈ ఘటనకు అల్లు అర్జున్, పుష్పటీమ్ బాధ్యత వహించాలన్నారు. పోలీసుల అనుమతి లేకుండా అల్లు అర్జున్ రావడం సరికాదన్నారు. పోలీసులతో పాటు ఇంటెలిజెన్సీ విభాగం పరిస్థితిని అంచనా వేయటంలో విఫలమయ్యారని చెప్పారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా ఘటనకు సంబధించిన వ్యవహారం పట్ల నిష్పక్షపాతంగా విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వానికి సూచించారు.

తల తాకట్టు పెట్టయినా పేదల సొంతింటి కల నిజం చేస్తాం

- ఇందిరమ్మ ఇళ్లు పథకం కింద మొదటి దశలో 4.5 లక్షల ఇళ్లు
- 33 జిల్లాలకు ప్రాజెక్ట్ డైరెక్టర్ల నియామకం
- ఫిర్యాదుల కోసం త్వరలో టోల్ ఫ్రీ నెంబర్, వెబ్‌సైట్ : మంత్రి పొంగులేటి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తలతాకట్టు పెట్టయినా సరే పేదల సొంతింటికల నిజం చేస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి దశలో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా వచ్చే నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లను నిర్మిస్తామని వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షించేందుకుగానూ రాష్ట్రంలోని 33 జిల్లాలకు 33 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి కలిగిన ప్రాజెక్టు డైరెక్టర్లను నియమించామని చెప్పారు. ఏటా నాలుగున్నర లక్షల చొప్పున వచ్చే నాలుగేళ్లలో 20 లక్షలకు తక్కువ కాకుండా అత్యంత నిరుపేదలకు ఇళ్లు నిర్మిస్తామన్నారు. ఈ నెల 23న నాటికి సుమారు 32లక్షల దరఖాస్తులను పరిశీలించామని తెలిపారు. జనవరి మొదటి వారంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని తెలిపారు. ఆ తర్వాత లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వం గృహ నిర్మాణ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని బలోపేతం చేస్తోందని వివరించారు. వివిధ విభాగాల్లో పని చేస్తున్న 95 శాతం కార్పొరేషన్ ఉద్యోగులను వెనక్కి తీసుకొచ్చామని చెప్పారు. ఈ ఏడాది నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణమే కాకుండా 20లక్షల ఇళ్లు నిర్మించేందుకు అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంటున్నా మని చెప్పారు. చిన్నచిన్న తప్పులైనా జరగకుండా అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని భరోసా ఇచ్చారు. మొదటి విడతలో వికలాంగులు, వితంతువులకు అవకాశం ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం తన నిబంధనల మేరకు కొంత మందిని తిరస్కరించినా రాష్ట్ర ప్రభుత్వం తరపున వారికి ఇళ్లు ఇస్తామన్నారు. కేంద్రం విధించే నిబంధనలను ఆమోదిస్తూ కేంద్ర నిధులను తీసుకుంటామని చెప్పారు. ఈ విషయంలో తాము ఎటువంటి బేషజాలకు పోయేదిలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్నా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం విషయంలో తగ్గేదిలేదని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికిగానూ ప్రత్యేక విధివిధానాలను ప్రకటిస్తామన్నారు. వారంరోజుల్లో ప్రత్యేక ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రత్యేక వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నెంబర్లు ఇస్తామని చెప్పారు. రాష్ట్రంలోని ఏ మారుమూల తండా, లేదా గ్రామం నుంచైనా ఫిర్యాదు చేస్తే తక్షణం స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే గ్రామాల వారీగా రెవెన్యూ అధికారుల నియామకానికి నిర్ణయించారని చెప్పారు. త్వరలో 1200 మంది సర్వేయర్లను నియమిస్తామని వివరించారు. రేషన్‌కార్డులతో సంబంధం లేకుండా సొంత స్థలం ఉన్న వారికి తొలి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. గ్రామాల వారీగా ఇందిరమ్మ కమిటీలు లబ్దిదారులను ఎంపికచేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇళ్లనూ నిర్మిస్తామన్నారు.

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 2వ అదనపు సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) -కమ్-సెకండ్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్
యం.సి.నెం.13/2023

Between:
శ్రీమతి పిల్లి మల్లిక, భర్త.రాహుల్, తండ్రి.వగల చలపతి, డోర్ నెం.11-4-42/1, బ్రిడ్జిపేట, శ్రీనివాసపురం, కొవ్వూరు, కొవ్వూరు (మం), తూ॥గో॥జిల్లా. ...పిటీషనరు
మరియు
శ్రీ పిల్లి రాహుల్, తండ్రి.బాబ్జి, ప్లాట్ నెం.409, సంపద రెసిడెన్సీ, ప్రగతినగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా ...రెస్పాండెంటు

పై నెంబరు మనోవర్తి పిటీషన్‌లో రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించుచున్ననూ వాటిని తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున, శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, ది.31-12-2024వ తేదీ, ఉ.10.00 లకు మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని, పై కోర్టు వారి ఎదుట హాజరు అయి. మీఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : 31-12-2024
యాగంటి చలపతిరావు
కొవ్వూరు అడ్వకేట్ - కొవ్వూరు
తేది: 24-12-2024 సెల్: 9440480154

IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE CITY CIVILCOURT AT:HYDERABAD
EP.No 18 of 2017
IN
ABR/CF. No 262 0f 2015
Between:
Ms.Margadarsi Chit Fund Pvt Ltd. ...Decree Holder
AND
Mr.P.Muralidhar & Ohers ...Judgement Debtors
To
Mr.P.Muralidhar, So.PV.Ramana, R/o. H.No.1-7-933, Ram Nagar, Hyderabad. ...Jdr. No.1
Mr.N.Madhu. So.N.Chandraiah. R/o. H.No,1-7-1000/3, Ram Nagar, Hyderabad. ..Jdr.No.2
In the above mentioncd E.P.the below mentioncd property is brought for Sale to realize the Decree Debt Rs. 2994906/- Auction is going to be held on 20.01.2025 at Court premises at 10.30 A.M., Therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which is opened to one and all.
SCHEDULE OF PROPERTY BELONGING TO JDR Nos.1 & 2 MR.P.MURALIDHAR AND JDR NO.2 MR.N.MADHU REGISTERED VIDE SALE DEED No.1904/2004, DT, 05.07.2004.
All that the House bearing Municipal (Old No.1-9.180/A and (New) No. 1-9-180/A/1. admeasuring 93.75 Sq.Yds or 78.37 Sq.Mtrs siluated at Ramnagar, Zamisthapur, Hyderabad. Registered under the S R O Chikkadpally. Hyderabad and within the following boundaries:
North House of Srihari
South House of T.Gopal
East 7 Feet Wide Lane
West 20' Wide Lane
(BY ORDER OF THE COURT)
R.CHAKRADHAR,
Advocate for DHR
H.No.6-1-295/1,
Padma Rao Nagar.
Secunderabad.

ప్రజా ప్రతినిధుల పెండింగ్ బిల్లులను విడుదల చేస్తాం

- రూ.10 లక్షల్లోపున్న వాటికి ప్రాధాన్యత
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు తదితర ప్రజా ప్రతినిధులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల విడుదలకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రూ.10 లక్షల లోపున్న బకాయిలను త్వరలోనే విడుదల చేయనున్నట్టు ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు డిప్యూటీ సిఎం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2023 డిసెంబరు 7 నాటికి రాష్ట్రంలోని సర్పంచులు, జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు తదితర ప్రజా ప్రతినిధులు చేసిన పనులకుగాను సుమారు రూ.1,300 కోట్ల వరకు పెండింగ్ బిల్లులున్నాయని వివరించారు. ఇందులో రూ.10 లక్షలు లోపున్న బకాయిల విలువ సుమారు రూ.400 కోట్ల వరకు ఉన్నట్టు గుర్తించామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు పడుతున్న ఇబ్బందులపై సీఎం రేవంత్ రెడ్డి, తాను చర్చించామని తెలిపారు. గత ప్రభుత్వ పెద్దలు వారితో పనులు చేయించి, బిల్లులను పెండింగ్‌లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా వారిని వీధి పాల్జేశారని విమర్శించారు. ప్రజా ప్రతినిధుల ఇబ్బందులకు కారణమైన బిఆర్ఎస్ నేతలే... పెండింగ్ బిల్లుల కోసం రోడ్లపైకి వస్తాం, ధర్నాలు చేస్తామంటూ ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. వాటి గురించి బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదంటూ డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా హితవు పలికారు.

దక్షిణాది అటవీ అధికారుల సమాఖ్య అధ్యక్షులుగా పవన్ కుమార్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

దక్షిణాది రాష్ట్రాల అటవీ అధికారుల సమాఖ్య అధ్యక్షులుగా గజ్వేల్ అటవీ సెక్షన్ అధికారి పవన్ కుమార్ ఎన్నికయ్యారు. అదేవిధంగా అఖిల భారత అటవీ అధికారుల సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన డిప్యూటి రేంజ్ అధికారి మహమ్మద్ మోజం అలీ ఖాన్, ఆల్ ఇండియా జాయింట్ సెక్రటరీగా మెదక్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఆజం హుస్సేన్ ఎన్నికయ్యారు. మంగళవారం ఢిల్లీ విజ్ఞాన భవన్‌లో జాతీయ అటవీ అధికారుల సమాఖ్య ఎన్నికలు జరిగాయి. ఇందులో పవన్ కుమార్ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. జాతీయ కార్యవర్గంలో పవన్ కుమార్‌కు అవకాశం దక్కడం ద్వారా అటవీ అధికారులు,సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమైందని అటవీ అధికారుల సంఘం, అటవీ శాఖ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



Utkarsh Small Finance Bank
Aapki Ummeed Ka Khaata
(A Scheduled Commercial Bank)
జోనల్ ఆఫీసు : వెంకట్ ప్లాజా 2, గ్రీన్‌లాండ్స్ రోడ్, పంజాగుట్ట ఆఫీసర్స్ కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500 082.
రిజిస్టర్డు ఆఫీసు : ఉత్కర్ష్ టవర్, ఎన్‌హెచ్-31 (ఏయిర్‌పోర్టు రోడ్), సెహామల్‌పూర్, కాజీ సరాయి, హర్‌హువా, వారణాసి, ఉ.ప్ర.-221 105.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా దిగువ రుణగ్రహీతలకు ప్రకటన ఇవ్వడమేమనగా, వారిచేత బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయ అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు మరియు రుణం నాన్-పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. వారిచే బ్యాంకుకు ఇచ్చిన వారి గతంలో తెలిసిన చిరునామా పై, ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి నోటీసులు జారీచేయబడినవి, దీనికి అదనంగా సదరు రుణగ్రహీతలకు వారికి సమాచారం నిమిత్తం ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేయబడుచున్నది.

క్ర సం.	బ్రాంచి పేరు	రుణ ఖాతా నం.	రుణగ్రహీత / హామీదారు పేరు (ఆస్తి యజమాని)	ఎన్.పి.ఏ తేది	డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తాలు
1	హైదరాబాద్	154214000 0006846	శ్రీ దొన్వన్ వీరన్న తండ్రి దొన్వన్ దేవ్య (రుణగ్రహీత & తాకట్టుదారు), శ్రీమతి దోనవాను రాధ భర్త దోనవాను వీరన్న (సహ-రుణగ్రహీత)	03/11/2024	₹ 4,12,616.86/-

ఆస్తి/ల వివరణ : రేవతి సెంటర్, మేకలబండ ఏరియా, నెహ్రూనగర్, ఖమ్మం నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో, ఖమ్మం జిల్లా (తెలంగాణ) 507003 వద్దగల 61 చ.గ.ల విస్తీర్ణంతో ఇంటి నం.11-6-30 వద్దగల ఆస్తి యొక్క మొత్తం భాగం. ఆస్తి సరిహద్దులు : తూర్పు : గంగి యొక్క ఖాళీ ల్యాండ్, పడమర : 2 అ.ల వెడల్పు ఉమ్మడి గల్లి & ఔటర్ మున్సిపల్ క్వార్టర్, ఉత్తరం : మున్సిపల్ కార్పొరేషన్ గల్లి, దక్షిణం : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు.

పై రుణగ్రహీతలు మరియు వారి హామీదారులు (ఎవరైతే వర్తించునో వారు) సెక్షన్ 13(2) క్రింద, నోటీసు జారీచేసిన తేది నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇస్తున్నారు, విఫలం చెందిన ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ (సెక్యూరిటీ) ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల క్రింద నోటీసు జారీచేసిన తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకొంటారు.

తేది : 25.12.2024
ప్రదేశం : హైదరాబాద్
సం/- (అధీకృత అధికారి)
ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

విద్యలో సమానత్వం రావాలి

- ప్రభుత్వ రంగంతోనే నాణ్యమైన ఉచిత విద్య సాధ్యం
- ప్రభుత్వ విద్యాభివృద్ధి లక్ష్యంగా టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆరో మహాసభ : ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

విద్యారంగంలో సామాజిక ఆర్థిక అంతరాలు తొలగిపోయి సమానత్వం రావాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర 6వ విద్య, వైజ్ఞానిక మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్, ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఆరవ మహాసభలు నల్లగొండ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో ఈ నెల 28, 29, 30 తేదీల్లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం నల్లగొండ జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటిరోజు వేలాదిమంది ఉపాధ్యాయులతో బహిరంగ సభ, 29, 30న ప్రతినిధుల సభ జరగనుందన్నారు. ఈ మహాసభల్లో. ప్రభుత్వ విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేయాలి? ప్రజలు ఏమి ఆశిస్తున్నారు. ఉపాధ్యాయ వర్గంగా ప్రభుత్వ రంగంలో ఏ పాత్ర పోషించాలి? ప్రభుత్వ రంగ విద్యా విధానాన్ని బలోపేతం చేయడం, ఉపాధ్యాయుల ఉపాధ్యాయ తర సిబ్బంది సమస్యల పరిష్కారం, రానున్న మూడు సంవత్సరాల్లో విద్యారంగా అభివృద్ధి కోసం చేయాల్సిన అంశాలపై చర్చించి తీర్మానాలు చేసి ప్రభుత్వానికి అందజేయనున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పదేళ్ల కాలంలో విద్యారంగాన్ని అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యానికి గురి చేశారన్నారు. విద్యారంగం అంటే ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ గిరిజన సంక్షేమ పాఠశాలలు ఉంటాయి వీటిని పట్టించుకోకుండా గత ప్రభుత్వం 650 గురుకులాలు పెట్టి అంతా గురుకుల విద్యతోనే సాధ్యమవుతుందని భ్రమలు ప్రజల్లో కల్పించిందని చెప్పారు. పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచడం కాని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం కానీ గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. నూతన ప్రభుత్వం 22 వేల పోస్టులకు పదోన్నతులు కల్పించిందన్నారు. 35 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలు కల్పించిందన్నారు. పాఠశాలల్లో ఉచిత విద్యుత్‌ను ప్రవేశపెట్టి కంప్యూటర్ల ద్వారా, ప్రొజెక్టర్‌ల ద్వారా విద్యను బోధించేందుకు అవకాశం కల్పించారన్నారు. నేడు సమాజంలో ఆర్థిక అసమానతలకు అంతులేకుండా పోయిందన్నారు. సామాజిక అంతరాలు తగ్గిపోయి లేనివాడు, ఉన్నవాడు, ఒకే పాఠశాలలో చదివినప్పుడు అంతరాలు తొలగిపోతాయని అన్నారు. ప్రభుత్వ విద్యా రంగంలోనే నాణ్యమైన ఉచిత విద్య సాధ్యం అన్నారు. ప్రయివేట్ రంగం అంటే కర్మాగార కేంద్రమన్నారు. ప్రయివేట్ యూనివర్సిటీలలో సైతం అసమానతలు ఏర్పడి విద్యారంగంలో అంతరాలు పెరిగిపోతున్నాయని చెప్పారు. అసమానతలు కొనసాగితే ఆర్థిక సామాజిక అంతరాలు ఏర్పడితే విద్యలో సమానత్వం సాధించలేమన్నారు. దేశంలోని కేరళ, ఢిల్లీ రాష్ట్రాల్లో ప్రభుత్వ విద్య నాణ్యత విద్య కలిగి ఉందన్నారు.

ఉపాధ్యాయులకు ఆన్‌డ్యూటీ సౌకర్యం : రాజశేఖర్‌రెడ్డి

రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సభలకు ప్రభుత్వం ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించిందని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం కో కన్వీనర్ ఎడ్ల సైదులు, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి , నల్లగొండ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, ఉపాధ్యక్షులు బి అరుణ, నర్రా శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జి అరుణ, జిల్లా కార్యదర్శులు రమాదేవి, నలపరాజు వెంకన్న, పగిళ్ల సైదులు, కొమర్రాజు సైదులు, వేదశ్రీ, ఆడిట్ కమిటీ కన్వీనర్ మురళయ్య, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశిధర్, మైనార్టీ రెసిడెన్షియల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పయ్యావుల భరత్, సైదులు, జ్యోతి బాబు, సురేందర్ రెడ్డి, పగిడిపాటి నరసింహ, రమణ, రాజేష్, సంతోషం పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల బస్సు జాతార ప్రదర్శన

నల్లగొండ జిల్లా దేవరకొండలో ఆశాల బస్సు జాతాకు స్వాగతం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ రూ.18వేల కనీస వేతనం నిర్ణయించాలని, పిఎఫ్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఆశాలు చేపట్టిన బస్సు జాతాకు ప్రతిచోట ఆదరణ లభిస్తోంది. మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో బస్సు జాతాకు నాగర్‌కర్నూల్‌లో ఘనంగా పూలమాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నుంచి పోస్ట్ ఆఫీస్ వరకు బతుకమ్మలు, బోనాలతో ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో సభ నిర్వహించారు. ఆ తర్వాత నల్లగొండ జిల్లా దేవరకొండకు చేరుకోగా.. జాతాకు బతుకమ్మలు బోనాలతో ఆశా వర్కర్లు, సిఐటియు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. టిటిడి కల్యాణ మండపం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ ఈ సందర్భంగా జరిగిన సభల్లో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి ప్రభుత్వాన్ని మాట్లాడారు. ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకోవాలని, ఫిక్స్ వేతనం రూ.18వేలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఇస్తున్న పారితోషకం అనేక సంవత్సరాలుగా పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన ఫలితంగానే వచ్చిందని, ఫిక్స్ వేతనం వచ్చే ఫిబ్రవరి బడ్జెట్ సమావేశంలో ప్రకటించాలన్నారు. ఆశావర్కర్లు సమస్యలు పరిష్కరించాలని పోరాటాలు చేస్తుంటే ప్రభుత్వం మాత్రం నిర్బంధాలతో బెదిరిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బస్సు జాత బృందం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాట్య గురువులకు విదేశీ భారతీయ నర్తకుల నివాళి

ప్రజాశక్తి కల్చరల్

భారత్ దేశం నుండీ సుమారు ముప్పై ఏళ్ల క్రితం తరలి వెళ్లి అమెరికా లో స్థిర పడిన సోదరీమణులు షాలిని శ్రీనివాసన్ సౌమ్య శ్రీధర్ సాయి నృత్య డాన్స్ అకాడెమీ స్థాపించి భరతనాట్యం మొహినీఅట్టం నృత్య రీతులలో శిక్షణ ఇస్తున్నారు వారు భారత్ లో ఐదు నగరాలలో గత నాట్య గురువులను స్మరిస్తూ శ్రద్ధాంజలి పేరిట నృత్య నివాళి తమ శిష్య బృందంతో గురు పరంపర ను కొనసాగించే ప్రయత్నం లో భాగంగా బిర్లా సైన్స్ సెంటర్ ఆడిటోరియం లో సోమ వారం ప్రదర్శించారు విఖ్యాత నాట్య గురువు రుక్మిణీ అరుండాల్ కళాక్షేత్ర లో శిక్షణ పొందిన అరవిందన్ వసంత అరవిందన్ ల శిష్యులు ఇన షాలిని శ్రీనివాసన్ సౌమ్య శ్రీధర్ లు తమ శిష్యులు ఓవియ కౌశిక్,కృష్ణ ప్రమోద్,కైరా పటేల్ ,అన్య, నికాషా పటేల్, ఇస్బెల్లా అంటోనీ ఏంజెలీనా అంటోనీ లతో కలసి భారత నాట్య ప్రదర్శన లో పలు అంశాలు నర్తించారు ముఖ్య అతిథిగా సాంస్కృతిక పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని దీపారాధన చేసి కార్యక్రమం ఆరంభించారు కాంగ్రెస్ నాయకులు మధు యస్కీ పాల్గొన్నారు

త్రిబుల్ ఆర్ నిర్వాసితుల నిరసన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆందోళన చేస్తున్న త్రిబుల్ ఆర్ నిర్వాసితులు

త్రిబుల్ ఆర్ రోడ్డుకు భూములు ఇవ్వాలంటే బహిరంగ మార్కెట్లో ఉన్న భూముల ధరలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట త్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న నిర్వాసితులు మంగళవారం నిరసన తెలిపారు. మర్కుక్ మండలం చేబర్తి, పాతూరు, పాములపర్తి, జగదేవపూర్ మండలం లింగారెడ్డిపల్లి, వర్గల్ మండలం సాములపల్లి తదితర గ్రామాల చెందిన భూనిర్వాసితులు ఆర్‌డిఒ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఇప్పటికే మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టుల కాలువలకు భూములు ఇచ్చి సర్వం కోల్పోయినట్టు వారు ఆవేదన చెందారు. తిరిగి త్రిబుల్‌ఆర్ రోడ్డుకు భూములు ఇవ్వాలంటే తాము బతికేది ఎలా అని ప్రశ్నించారు. భూములు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని, వాటికి ప్రభుత్వం బహిరంగ మార్కెట్లో ఉన్న ధరలు చెల్లించి తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వమూ నిర్వాసితులను ఇబ్బందులు గురిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్ల విలువ చేసే భూములను ప్రాజెక్టులకు, కాలువలకు, రోడ్లకు ప్రభుత్వాలు తీసుకుంటున్నాయని, పరిహారం మాత్రం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. కాంట్రాక్టర్‌కు కోట్లాది రూపాయలు కట్ట పెడుతున్న ప్రభుత్వాలు భూమి పోతున్న నిర్వాసితులకు డబ్బులు ఇవ్వమంటే చేతులు రావడం లేదని ఆవేదన చెందారు. తమ ప్రాంతంలో ఎకరం భూమి రూ 70 లక్షల నుంచి కోటి రూపాయలు పలుకుతుందని, అలాంటి భూమికి రిజిస్ట్రేషన్ ప్రకారం పరిహారం ఇస్తే ఎలా అని వారు ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నిర్వాసితులకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్‌పార్టీకి ఓట్లు వేస్తే ఈ ప్రభుత్వమూ నిర్వాసితులను నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ప్రజా ప్రతినిధుల కోసం రీజనల్ రింగ్ రోడ్డు డిజైన్ మార్చినట్టు రైతులు ఆవేదన చెందారు. అనంతరం ఆర్‌డిఒకు వినతిపత్రం అందించారు.

హైదరాబాద్ ఇళ్ల అమ్మకాల్లో 12 శాతం తగ్గుదల

- నవంబర్‌లో 5,516 యూనిట్ల విక్రయం
- నైట్‌ఫ్రాంక్ ఇండియా రిపోర్ట్

ప్రజాశక్తి -హైదరాబాద్

నగరంలో నివాస అమ్మకాలు భారీగా తగ్గాయి. ఈ ఏడాది నవంబర్‌లో నివాస రిజిస్ట్రేషన్లు 12 శాతం తగ్గి 5,516 యూనిట్లుగా నమోదయ్యాయని నైట్‌ఫ్రాంక్ ఇండియా మంగళవారం ఓ రిపోర్ట్‌లో తెలిపింది. గతేడాది ఇదే నెలలో 6,268 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. గడిచిన అక్టోబర్ నెల అమ్మకాలు 5,894 యూనిట్లతో పోల్చినా 6 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. విలువ పరంగా ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన నవంబర్‌లో 7 శాతం తగ్గి రూ.3,495 కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో రూ.3,741 కోట్ల విలువ చేసే అమ్మకాలు జరిగాయి. ఈ రిపోర్ట్‌లో హైదరాబాద్, మెడ్చల్ -మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లోని ప్రాంతాలను పరిగణలోకి తీసుకుంది. కాగా.. రూ.1 కోటి పైబడిన విలువ చేసే ప్రాపర్టీల రిజిస్ట్రేషన్లు మాత్రం 12 శాతం నుంచి 14 శాతం వాటాకు పెరగడం విశేషం.

హాజరు మినహాయింపు దరఖాస్తు గడువు 31

- ఇంటర్ బోర్డు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో వచ్చే ఏడాది మార్చిలో జరిగే ఇంటర్ వార్షిక పరీక్షలకు ప్రయివేటుగా హాజరయ్యే విద్యార్థులకు హాజరు మినహాయింపు దరఖాస్తు గడువును ఈనెల 31 వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి ఎస్ కృష్ణ ఆదిత్య మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రూ.500 జరిమానా విధించామని పేర్కొన్నారు. ఇంటర్ గ్రూపు మార్పునకు సంబంధించి దరఖాస్తు చేసేందుకూ అవకాశముందని తెలిపారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఆర్ట్స్/హ్యూమానిటీస్‌కు హాజరయ్యే విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

పూల రవీందర్‌కు టిఎంఎస్‌టిఎ మద్దతు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌కు తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (టిఎంఎస్‌టిఎ) మద్దతు ప్రకటించింది. రవీందర్‌ను మంగళవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు కలిసి మద్దతు లేఖను అందించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు కింద వేతనాలు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నోషనల్ సర్వీసు ఇప్పిస్తాననీ, కారుణ్య నియామకాలు, ఆరోగ్య కార్డులు వచ్చే విధంగా ప్రభుత్వంతో సంప్రదిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఎంఎస్‌టిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, సహ అధ్యక్షులు ధనుంజయ్, నాయకులు రవీందర్‌గౌడ్, ఆంజనేయులు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సెన్‌హైజర్ నుంచి ప్రొఫైల్ వైర్‌లెస్ ఆవిష్కరణ

హైదరాబాద్ : కంటెంట్‌ను క్రియేట్ చేసేటప్పుడు ఆడియో నాణ్యతను కోల్పోకుండా సులభంగా, త్వరగా ధ్వనిని క్యాప్చర్ చేయడంలో సహాయపడే వైవిధ్యమైన వైర్‌లెస్ ఆడియో సిస్టమ్ కూడా అవసరం. ఈ నేపథ్యంలోనే క్రియేటర్లు, వీడియోగ్రాఫర్‌ల కోసం, సెన్‌హైజర్ తాజాగా ప్రొఫైల్ వైర్‌లెస్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఇది మొబైల్ ఫోన్‌లు, కెమెరాలు లేదా కంప్యూటర్‌లకు కనెక్ట్ అవుతుందని సెన్‌హైజర్ ఇండియా కంట్రీ మేనేజర్ విపిన్ పుంగలియా తెలిపారు.

శానిటైజర్ పేలి ఇద్దరికి గాయాలు

- ప్రభుత్వాస్పత్రికి తరలింపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నారాయణపేట జిల్లా మద్దూరు మండలం మద్దూరు గ్రామంలోని మ్యాతరి భాస్కర్ (24) ఇల్లును శుభ్రం చేసే క్రమంలో ఇంటిలో ఉన్న ఐదు లీటర్ల డబ్బాలో ఉన్న హ్యాండ్ శానిటైజర్ బయటికి పడేస్తుండగా డబ్బా పేలింది. దీంతో అందులో ఉన్న శానిటైజర్ పక్కనేఉన్న మోనపురం రాజు (12), డబ్బు బన్నీ (12)పై పడి తీవ్ర గాయాలయ్యాయి. శానిటైజర్ కళ్లల్లో, ముఖంపై, చేతులపై పడటంతో పాటు తల వెంట్రుకలు కూడా కాలిపోయాయి. ప్రైవేట్ పార్ట్స్ కూడా తీవ్ర గాయాలయ్యాయి. పేలిన శబ్దం కిలోమీటర్ వరకు వినిపించడంతో ప్రజలు భయాందోళన చెందారు. పక్కనే ఉన్న పోలీసులు ఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. గాయాలైన వారిని మద్దూర్ ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స చేశారు. అనంతరం నారాయణపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ముంపు గ్రామాలను ఆదుకోవడంలో కీలక చర్యలు

- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- నక్కల గండి ప్రాజెక్టు బాధితులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే వంశీకృష్ణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సభలో పాల్గొన్న ముంపు గ్రామాల ప్రజలు

నక్కలగండి ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న నక్కలగండి తండా, మర్లపాడు తండా, కేశ్య తండా, మన్నే వారిపల్లి గ్రామాల నిర్వాసితులను రాజకీయాలకతీతంగా ఆదుకుంటామని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హామీ ఇచ్చారు. ఆర్‌అండ్‌ఆర్ ద్వారా భూ సేకరణ, ఇళ్ల నిర్మాణానికి అచ్చంపేట మండలం హాజీపూర్ గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేశామని, అన్ని వసతులతో ఆదర్శవంతమైన కాలనీని తీర్చిదిద్దుతామని, ముంపు గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. మంగళవారం మండల పరిధిలోని మర్లపాడు తండా గ్రామంలో కలెక్టర్, ఎమ్మెల్యేతో కలిసి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నక్కల గండి ప్రాజెక్టు నీటితో పలు గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని, ముంపు గ్రామాల ప్రజలు గమనించి ప్రభుత్వం అందిస్తున్న పరిహారాన్ని స్వీకరించి, ముందుకు రావాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక ఎమ్మెల్యేలతో పాటు జిల్లా యంత్రాంగం ప్రభుత్వంతో మాట్లాడి అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అచ్చంపేట మండల పరిధిలోని హాజీపూర్ గ్రామం, మన్నేవారిపల్లి లేదా సిద్ధాపూర్ గ్రామాలలో ఇప్పటికే గుర్తించిన ప్రభుత్వస్థలంలో రోడ్లు, అండర్ డ్రైనేజీ వ్యవస్థ, గ్రామస్థాయి ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాల, అంగన్వాడీ నిర్మాణాలు చేపడతామన్నారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ఈ ప్రాంతం బాగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నక్కల గండి ప్రాజెక్టు 2026 నాటికి ప్రస్తుతం గ్రామసభ నిర్వహిస్తున్న గ్రామంలో పూర్తిగా ముంపునకు గురై, ప్రాజెక్టు నీరు నిలిచి ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా నిలవాలని ఉద్దేశంతోనే ముంపు గ్రామాల ప్రజలతో గ్రామసభను నిర్వహిస్తుందని తెలిపారు.

గ్రామస్తులు మాట్లాడుతూ రిజర్వాయర్‌లో చేపల వేటకు, టూరిజంలో భాగంగా జరిగే అభివృద్ధిలో తమకు ప్రాధాన్యత ఇవ్వాలని, గజానికి రూ.మూడు వేల చొప్పున పరిహారం అందించాలని కోరారు. మైదాన ప్రాంతానికి వెళ్ళితే తమ ఏజెన్సీ హక్కులు కోల్పోతామని, కావున ఏజెన్సీ హక్కులు కల్పించాలని కలెక్టర్‌ను డిమాండ్ చేశారు. సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి సానుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్, ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ మాధవి, డిఎస్‌పి శ్రీనివాస్త, తహసీల్దార్ చంద్రశేఖర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్మగ్లింగ్, నేరాలు చేయటం హీరోయిజమా?

- సమాజానికి ఎలాంటి మెసేజ్ ఇస్తున్నారు?
- ఒకప్పటి సినిమాలకు సమాజహితమే ఇతివృత్తం
- తప్పు చేస్తే ఎవరైనా జైలుకు వెళ్లాల్సిందే
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

స్మగ్లింగ్, నేరాలు చేయటమే హీరోయిజంగా సినిమాలు తీయటం బాధాకరమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి సినిమాలతో సమాజానికి తప్పుడు సంకేతాన్ని ఇస్తున్నారని చెప్పారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, పేదవారిని హీరోగా చూపించేలా గతంలో సినిమాలు ఉండేవన్నారు. కానీ ఇప్పుడు మంచి పక్కకు పోయి విలనిజం హీరోలా చూపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటతో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్ కిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించామని.. బాలుడి ఆరోగ్యం కొంచెం క్రిటికల్‌గానే ఉందని చెప్పారు. ప్రస్తుతం సినిమా వర్సెస్ ప్రభుత్వం, సమాజం, జనం అనే విధంగా బయట చర్చ జరుగుతోందన్నారు. ఈ ఘటన తర్వాత విప్లవాత్మకమైన నిర్ణయాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడటంతో అందరికీ వాస్తవాలు తెలిశాయన్నారు. పోలీసులు కూడా అన్ని అంశాలు క్లియర్‌గా చెప్పారన్నారు. ప్రభుత్వం, పోలీసులు చెప్పిన మాటలు వింటే, అల్లు అర్జున్ చెప్పిన వివరాలు నమ్మశక్యంగా లేవన్నారు. తొక్కిసలాటలో రేవతి చనిపోవడం బాధాకరమని తెలిపారు. ఘటన జరిగిన వెంటనే థియేటర్ వద్ద శ్రీతేజ్‌కు పోలీసులు సిపిఆర్ చేయడమే బాబు బతకడానికి కారణం అని డాక్టర్లు చెప్పారని తెలిపారు. ఒక్కప్పుడు సమాజాన్ని మార్చడానికి సినిమా ఉపయోగపడేదన్నారు. జన నాట్యమండలి కళాకారులు అనేక మంది ఆనాడు సినిమా మాధ్యమం ద్వారా ప్రజలకు ప్రజా సమస్యల పట్ల చైతన్యాన్ని నింపారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు భావాజాలం ఉన్న వారు అనేక మంచి సినిమాలు తీశారని తెలిపారు. ఇప్పుడు వచ్చే సినిమాలు సమాజాన్ని ఎటు వైపు తీసుకెళ్తుందని ప్రశ్నించారు. ఇలాంటి సినిమాలు వస్తుంటే సెన్సార్ బోర్డు ఏం చేస్తోందని అడిగారు. అది బోర్డు పూర్తిగా ఫెయిల్ అయిందని విమర్శించారు. పెద్ద ప్రొడ్యూసర్ల చేతుల్లో సెన్సార్ బోర్డు చిక్కుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. సినిమా అంటే డబ్బు అనేలా పరిస్థితి మారిందన్నారు. టికెట్ ధర మూడు వేలకు పెంచడం అంటే సామాన్య వ్యక్తి సినిమాకు వెళ్ళే పరిస్థితి ఉందా? అని నిలదీశారు. ఇంత అధ్వానంగా సినిమాలు వస్తే, రెట్లు పెంచితే.. ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తున్నారనీ, చిన్న సినిమాలకు ఎందుకు ప్రోత్సాహం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. సినిమా, ప్రొడ్యూసర్లు కలిసి ఒక మాఫియాలా తయారయ్యారని వ్యాఖ్యానించారు. సినిమాలకు తాము వ్యతిరేకం కాదని, సినిమాకు బీజం వేసిందే కమ్యూనిస్టులని చెప్పుకొచ్చారు. చట్టాలను మార్చాలని.. అప్పుడే సామాన్యులు, చిన్న వారు బతికే పరిస్థితి వస్తుందన్నారు. స్మగ్లింగ్, నేరాలు చేసే వారిని హీరోలా చూపించడం మానేయాలన్నారు. బౌన్సర్ల తీరు మరీ అధ్వానంగా మారిందన్నారు. వారి వల్లే సంధ్య థియేటర్‌లో ఈ ఘటన జరిగిందని చెప్పారు. ఆ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలను రక్షించడం పోలీసులు బాధ్యతన్నారు. శ్రీతేజ్ కుటుంబానికి రూ.25 లక్షలు అల్లు అర్జున్ అనౌన్స్ చేశారనీ, కానీ కేవలం రూ.10 లక్షలు ఇచ్చి, రూ.15 లక్షలు తర్వాత ఇస్తా అనడం ఏంటని ప్రశ్నించారు. ఈ సంధ్య థియేటర్ ఘటనను కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయం చేస్తున్నాయని మండిపడ్డారు.

అశోక్‌నగర్‌లోని హాస్టల్‌లో యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న మహిళా అభ్యర్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన హైదరాబాద్ చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా సోమారం గ్రామానికి చెందిన రేణుక (24) హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు హాస్టల్‌లో ఉంటూ పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకుంటోంది. ఇటీవల కుటుంబ సభ్యులు ఆమెకు వివాహం చేయాలని నిశ్చయించారు. ఈ మేరకు ఒక యువకుడితో ఎంగేజ్మెంట్ చేశారు. 2025 ఫిబ్రవరి 7న పెళ్లి ముహూర్తం కూడా ఖరారు చేసినట్టు సమాచారం. పెళ్లి చేసుకునే వరకు హైదరాబాద్‌లోనే ఉండి చదువుకుంటానని అశోక్‌నగర్ హాస్టల్‌లో ఉంటోంది. అయితే పెండ్లి చేసుకోవడం ఇష్టం లేక తీవ్ర మనస్థాపం చెంది సోమవారం రాత్రి హాస్టల్‌లో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. పక్కరూమ్‌లో ఉన్న స్నేహితురాలు గమనించి హాస్టల్ సిబ్బందికి సమాచారం అందించింది. కొన ఊపిరితో ఉన్న రేణుకను గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆమె అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. పెళ్లి పీటలు ఎక్కాల్సిన కూతురు విగతజీవిగా మారడంతో యువతి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆత్మహత్యకు పెళ్లి ఇష్టం లేకపోవడమే కారణమా మరేదైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుంటే ఊరుకోం

- ముదిరాజ్, విశ్వకర్మ కులసంఘ నాయకులతో ఎమ్మెల్సీ కవిత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వకుండా ఎగవేసే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు కోసం పోరాటం చేస్తామన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ, విశ్వకర్మ కుల సంఘ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో కవితను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కామారెడ్డి బిసి డిక్లరేషన్‌తోపాటు వారికి ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని విమర్శించారు. హామీల అమలు కోసం పోరాటం చేస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా బిసిలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. బిసిల సంక్షేమ పథకాలకు ప్రభుత్వం తూట్లు పొడుస్తోందన్నారు. బిసి సంక్షేమం కోసం ఎన్ని రూ.కోట్ల నిధులు ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ బిసి ఫ్రంట్ బొల్లా శివశంకర్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్, దాసరి నరేష్ ముదిరాజ్, నాగభూషణం ముదిరాజ్, బిక్షపతి ముదిరాజ్, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చీఫ్, వ్యవస్థాపకులు పుష్పగిరి, జాతీయ సహాయ కార్యదర్శి చొల్లేటి ప్రభాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మిర్చి విత్తనాలపై నివేదిక ఇవ్వండి

- వ్యవసాయ శాఖ డైరెక్టర్‌కు కోదండరెడ్డి లేఖ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం కిలోత్‌తండా నలుగురు చిన్న రైతులు కౌలుకు భూమి తీసుకుని 'సాయి కృష్ణ సీడ్స్ అండ్ పెస్టీ సైడ్స్' దుకాణంలో విత్తనాలు కొన్నారని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తెలిపారు. ఆ విత్తనాలతో పంట పాడైందనీ, రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. ఇదే అంశంపై మంగళవారం ఆయన వ్యవసాయ శాఖ డైరెక్టర్‌కు లేఖ రాశారు. దీనిపై సమగ్రంగా నివేదిక అందజేయాలని కోరారు.

వరి కొయ్యలు కాల్చొద్దు

వరి కొయ్యలు కాల్చొద్దని శాస్త్రవేత్తలు రైతులను కోరారు. తెలంగాణ ప్రభుత్వం, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మాట్లాడారు. 'వరి కొయ్యలు కాల్చడం-నష్టాలు'పై రైతులకు సలహాలు, నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నేల అనేక జీవులకు ఆవాసమనీ, వాటిలో ప్రతి ఒక్క జీవి నిర్దిష్ట పర్యావరణ ప్రాముఖ్యతను కలిగి ఉందని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ రైతు వేదికల నుంచి జిల్లా వ్యవసాయ అధికారులతోపాటు వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. డాక్టర్ ఎం.శంకరయ్య ప్రిన్సిపల్ సైంటిస్ట్ రైతులకు అవగాహన కల్పించారు.